# విజయవంతంగా రాధ హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరం

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్

కుకునూరు మండల కేంద్రంలో రామసింగారం నందు రాధ హాస్పిటల్ భద్రాచలం వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు. ఈ శిబిరంలో భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొని వైద్య సేవలను పొందారు. శిబిరంలో జనరల్ మెడిసిన్, , బీపీ, షుగర్, థైరాయిడ్ , ఈసీజీ వంటి పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. అనుభవజ్ఞులైన వైద్యులు అలినా శాంతి, శరత్ చంద్ర రోగులను పరిశీలించి అవసరమైన మందులు,సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో సుమారు 300 మంది రోగులు పాల్గొన్నారు. పరీక్షలు చేయించుకొని అవసరమైన వారికి ఉచిత మందులు రాధా హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ రాజేష్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హాస్పిటల్ నిర్వాహకులు అబ్రహం




మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్య పరిరక్షణ తమ ముఖ్య లక్ష్యమని తెలిపారు. గతం లో ఏజెన్సీలో పాఠశాలలో నిర్వహించామని ఇప్పుడు వైద్య సేవలు నిర్వహించి ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని పేర్కొన్నారు. రాధా హాస్పిటల్ భద్రాచలం డాక్టర్ అలీన శాంతి మాట్లాడుతూ పేద ప్రజలకు తక్కువ ఖర్చుతో కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించడం జరుగుతుందని. స్త్రీలలో సంతాన సాఫల్యక, స్త్రీ సమస్యలు, గర్భాశయ ఇబ్బందులు వంటి వైద్య సేవలు అందిస్తున్నామని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు ఈ శిబిరంలో రకరకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించిన,మందులను ఉచితంగా అందించిన ప్రశంసిస్తూ, హాస్పిటల్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాధా హాస్పిటల్ భద్రాచలం మేనేజర్ ప్రభాకర్, 10 మంది సిబ్బంది, స్థానిక పాస్టర్ సాయిబాబు ఈ వైద్య శిబిరంలో పాల్గొన్నారు.

# అంబేద్కర్ స్ఫూర్తితో రక్తదాన శిబిరం యువజన సంఘం పిలుపు

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 12, గాయత్రి వార్తలు:రిపోర్టర్ : మునిరత్నం

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా సేవా కార్యక్రమాల్లో భాగంగా ఈనెల 14న పట్టణంలోని శ్రీ నల్ల గంగమ్మ దేవస్థానం బహుదూర్ పేటలో రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు అంబేద్కర్ యువజన సంఘం ప్రతినిధులు తెలిపారు. అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు ఎం.శివ శంకర్, ఏ.వి. రాజా, ఎన్.శేఖర్, ఏ.బాబి, ఇ.గణేష్, సుభాష్, ఎం.మనోజ్ లు మాట్లాడుతూ అంబేద్కర్ యువజన సంఘం ను ఏర్పాటు చేసి ఏప్రిల్ 14 న అంబేద్కర్ జయంతి తో పాటు 25 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా మరింత మందికి సహాయం చేయాలని ఆలోచనతో ఈనెల 14న రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నాము. మహానీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను స్ఫూర్తిదాయకంగా తీసుకొని సామాజిక సేవలో భాగస్వాములుగా నిలవాలని మంచి ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని కులాలకు మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసి అంబేద్కర్ కు నివాళులు అర్పించాలని కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. రక్తదానం చేసి ప్రాణదాతలు అవ్వండి, మనిషి కోసం మనిషిగా నిలుద్దాంఅన్ని పిలుపునిచ్చారు. అదేవిధంగా రక్తదానంతో పాటు నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తామని



తెలిపారు. మానవత్వంతో రక్తదానం చేయదలచిన వారు 9985024080 నెంబర్ కు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చు అని సభ్యులు తెలిపారు.

# శ్రీకాళహస్తిలో జాబ్ మేళా యువతా.. ఉపయోగించుకోండి!

**– పవన్ నాయుడు పిలుపు**

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 12, గాయత్రి వార్తలు:రిపోర్టర్ : మునిరత్నం

శ్రీకాళహస్తి నియోజకవర్గంలో మాజీ మంత్రి స్వర్గీయ బొజ్జల గోపాలకృష్ణా రెడ్డి జయంతి సందర్భంగా ఏప్రిల్ 15 వ తేదీ ఉదయం 8:30 గంటలనుండి స్కిట్ ఇంజనీరింగ్ కళాశాల నందు శ్రీకాళహస్తి నియోజకవర్గ యువతకు ఉద్యోగ కల్పనే ధ్యేయంగా ఎమ్మెల్యే



బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ మెగా జాబ్ మేళాని నిర్వహించనున్నారని తొట్టంబేడు మండల తెలుగు యువత అధ్యక్షులు వట్టికుండల పవన్ నాయుడు తెలియజేశారు. ఈ జాబ్ మేళాలో 50కి పైగా ప్రముఖ కంపెనీలు పాల్గొని సుమారు 2000 కు పైగా ఉద్యోగ అవకాశాలను అందించనున్నాయి. కావున అభ్యర్థులు 10వ తరగతి నుండి పీజీ వరకు చదువుకున్న వారికందరికీ తమ ప్రతిభ ఆధారంగా ఈ జాబ్ మేళాలో ఉద్యోగం లభించే అవకాశం ఉందన్నారు. ఎమ్మెల్యే గారి ముఖ్య ఉద్దేశం ముఖ్యంగా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించి, నిరుద్యోగ సమస్యను తగ్గించడమే ప్రధాన ఉద్దేశ్యమని ఆయన పేర్కొన్నారు. తొట్టంబేడు మండల యువతీ యువకులు ఈ సువర్ణావకాశాన్ని తప్పకుండా వినియోగించుకోవాలని మీడియా ద్వారా పవన్ నాయుడు తెలియజేయడం జరిగింది.

# 33/11 కె.వి విద్యుత్ ఉపకేంద్రానికి శంకుస్థాపన

**– రూ.83 లక్షలతో అంతర్గత సీసీ రహదారుల ప్రారంభం**

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్

రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాలు శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఆదివారం ముసునూరు మండలం, చింతలవల్లి గ్రామంలో రూ.4.02 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 33/11 కె.వి విద్యుత్ ఉపకేంద్రానికి భూమిపూజ చేసి, శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో



రూ.83 లక్షలతో నిర్మించిన అంతర్గత సీసీ రహదారులను ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, రైతులు, నాయకులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమానికి ముందు గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించగా ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మంత్రి పార్థసారథి మాట్లాడుతూ గ్రామాభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. ప్రజలకు అవసరమైన ప్రతి అభివృద్ధి పనిని దశలవారీగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

# సుధాకర్ రెడ్డి ఆకస్మిక మృతి – మాజీ ఎమ్మెల్యే మధుసూదనరెడ్డి పరామర్శ

తొట్టంబేడు, ఏప్రిల్ 12, గాయత్రి వార్తలు:

తొట్టంబేడు మండలం, కంచనపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకుడు శ్రీరాములు రెడ్డి సోదరుడు సుధాకర్ రెడ్డి ఆకస్మిక మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆదివారం కంచనపల్లి చేరుకున్న ఆయన, సుధాకర్ రెడ్డి పార్థివదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను కలిసి, వారిని ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పార్టీకి మరియు గ్రామానికి సుధాకర్ రెడ్డి అందించిన సేవలను ఈ సందర్భంగా బియ్యపు గుర్తుచేసుకున్నారు. సుధాకర్ రెడ్డికి నివాళులర్పించిన వారిలో శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ కోవి చంద్రయ్య నాయుడు, నాయకులు రవీందర్ నాయుడు, గంగాధరం, భాస్కర్, దాము, కుమారస్వామి నాయుడు, పఠాన్ ఫరీద్, శ్రీవారి సురేష్ తదితరులు ఉన్నారు. ఈ



కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొని

# టైగర్ సఫారీ సందర్శకులకు కనిపించిన పెద్దపులి

**– నల్లమల అభయ అరణ్యంలో కనువిందు చేస్తున్న జంతుజాలం**

గాయత్రి వార్తలు:



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ గా పిలవబడే నల్లమల అడవుల్లో ఉన్న జీవరాశులను మరియు ప్రకృతి అందాలను వీక్షించడానికి తెలంగాణ టూరిజం అటవీశాఖ వారు ఏర్పాటు చేసిన టైగర్ సఫారీ కి ఆదివారం ఉదయం గుండం ప్రాంతంలో పెద్దపులి కనిపించి సందర్శకులకు కనువిందు చేసింది. ప్రకృతి అందాలను వీక్షించడానికి వచ్చిన వారికి పెద్దపులి కనిపించడంతో పర్యాటకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా పర్యాటకుల కోసం అప్పాపూర్ చౌరస్తా దగ్గర మహిళలకు బాత్రూమ్స్ సదుపాయం, మంచినీటి సదుపాయం మరియు వేయిటింగ్ హాల్ సౌకర్యం కల్పించాలని సందర్శకులు అటవీ శాఖ అధికారులను కోరుతున్నారు. సందర్శకులకు కావలసిన అన్ని ఏర్పాట్లు చేస్తే తెలంగాణ టూరిజన్నీ మరింత అభివృద్ధి చేయవచ్చు అని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

# నవోదయ పరీక్షలో జిల్లా వ్యాప్తంగా 19 ర్యాంకు సాధించిన విద్యార్థినికి ఘన సన్మానం..

గాయత్రి వార్తలు:



కామారెడ్డి జిల్లా బీర్కూరు మండలం కిష్టాపూర్ గ్రామంలో మాచబోయిన ఆత్మరామ్, మమత యొక్క కుమార్తె మాచబోయిన యశస్విని జవహర్ నవోదయ పరీక్షలో కామారెడ్డి జిల్లాలో 19వ ర్యాంకు సాధించడం జరిగింది. యశస్విని నిజాంసాగర్ నవోదయ పరీక్షలో మంచి ర్యాంక్ సాధించినందుకు కిష్టాపూర్ గ్రామ యువ నాయకుడు బుజ్జముల భాస్కర్ ఆధ్వర్యంలో యశస్విని కి సన్మానించడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ అట్కరి కృష్ణ వార్డ్ మెంబర్ లు గోపాల్ సాయిలు అరుణ కృష్ణమూర్తి,గ్రామ యువకులు సంజీవ్,మల్లేష్, హన్మాండ్లు యాదు,
వడ్ల లక్ష్మణ్ పాల్గొనడం జరిగింది.

# రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకుడు..

**– మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి**

గాయత్రి వార్తలు:



నూతనంగా రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డి ని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకుడు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి పాల్గొని ఆయనకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, వేం నరేందర్ రెడ్డి రాజ్యసభ సభ్యుడిగా రాష్ట్ర ప్రజల సమస్యలను పార్లమెంట్‌లో ప్రస్తావిస్తూ ప్రజల అభివృద్ధికి కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.

# మెడ్ ప్లస్ మెడికల్ స్టోర్ ని ప్రారభించిన కార్పొరేటర్ మల్లెల స్వప్నకుమారి.

గాయత్రి వార్తలు:



పాల్వంచ పట్టణం శాస్త్రి రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన మెడ్ ప్లస్ మెడికల్ స్టోర్ ని 37 వ డివిజన్ కార్పొరేటర్ మల్లెల స్వప్నకుమారి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా స్వప్నకుమారి నిర్వాహకులకు అభినందనలు తెలిపి వినియోగదారులకు నాణ్యమైన నమ్మకమైన సేవలు అందించాలని కోరడం జరిగింది. ప్రారంభ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు మల్లెల రవిచంద్ర,వర్తక సంఘ ప్రముఖులు కొప్పరపు రాము, రచ్చా శ్రీను,బీ ఆర్ ఎస్ నాయకులు నరకట్ల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

